నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
9 నవంబర్
2025


# క్రాస్ ఓటింగ్ భయం

**తారుమారు కానున్న విజయావకాశాలు**

**సర్పంచ్ ఎన్నికల్లో వ్యక్తికే ప్రాధాన్యం**



**కోదాడ/నినాదం:** గ్రామపంచాయతీ ఎన్నికలో ప్రధాన పార్టీల అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్ భయం పట్టుకుంది. ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత వ్యక్తులకు ఇచ్చే అవకాశం ఉండడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు ఓ రాజకీయ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసిన ఓటరు అదేపార్టీ నుంచి బరిలో ఉన్న వార్డు సభ్యుడికి ఓటు వేయకుండా తమకు అవకాశం ఉంది. దీంతో నాయకుల అంచనాలు తారుమారు అయ్యే అవకాశం ఉంది. కోదాడ నియోజకవర్గంలో రెండవ విడత జరుగనున్న ఎన్నికల్లో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బలపర్చిన అభ్యర్థుల మధ్యే పోటాపోటీ వాతావ రణం నెలకొంది. 2, 3 సార్లు బుజ్జగింపుల పర్వం, మంతనాలు జరిగినా విఫలం కావడంతో ఒక్కో పార్టీ నుంచి ప్రధాన గ్రామాల్లో ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉంటున్నారు. ఇందులో ఒకరిని పార్టీ మద్దతుదారులుగా ప్రకటించగా, మిగిలిన వారు రెబల్స్ కొనసాగుతున్నారు. కొన్నిచోట్ల పార్టీలు తమ మద్దతు ఎవరికీ అధికారికంగా ప్రకటించలేదు. ఇలాంటి పరిస్థితి ఉన్న గ్రామాల్లో తీవ్ర అయోమయం నెలకొంది. కొందరికి పార్టీల మద్దతు ఉన్నా ప్రజల నుంచి ఆశించిన సహకారం లభించడం లేదు. ఈ నేపథ్యంలో ఎవరు గెలుస్తారో?.. ఎవరు ఓడిపోతారో?.. తెలియని పరిస్థితి నెలకొంది.

**పోటీలో కొత్త ముఖాలు..**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం వరకు గ్రామం ముఖం చూడకుండా నగరాలు, పట్టణాల్లో స్థిరపడిన కొందరు నేడు పంచాయతీ పోరులో పోటీకి సిద్ధమయ్యారు. ఇక్కడే క్యాంపు వేసి గ్రామాల్లో గల్లీగల్లీ చుట్టేస్తున్నారు.

**ఓటుకు ప్రమాణం..**

అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. దేవుని మీద, కుటుంబ సభ్యుల మీద ఒట్లు వేయించుని ఓట్లు అడుక్కుంటున్నారు. ముందుగానే కొంత డబ్బు అప్పజెప్పి మాట తీసుకుంటున్నారు.

**'గుర్తు' చెరిగిపోకుండా..**

అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తులకు సంబంధించిన వస్తువులను ఓటర్లకు పంపిణీ చేస్తూ వారి మనసులో 'గుర్తు' చెరిగిపోకుండా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. బ్యాట్, స్టూలు, గ్యాస్ స్టౌవ్, ఉంగరం, గౌను, కత్తెర, ఫుట్బాల్, తదితర వస్తువులు అందజేస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎలాగైనా తమను ఆదరించాలని ఓటర్లను వేడుకుంటున్నారు.

## పనిచేసే నాయకులకు ఓటేయాలి : జూలకంటి రంగారెడ్డి




**మిర్యాలగూడ డిసెంబర్ 8( నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు పని చేసే నాయకులకు ఓటు వేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసే ఆలోచన కేవలం వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల అభ్యర్థులకు మాత్రమే ఉంటుందని అలాంటి వారిని ప్రజాపతినిధులుగా ఎన్నుకుంటే సమస్యలు పరిష్కారం కావడంతో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుంద న్నారు. గ్రామాల ప్రతిష్ట పెంచే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 16 గ్రామ పంచాయతీలలో సర్పంచులకు 150 పైగా వార్డు మెంబర్లకు పోటీ చేస్తున్నామని తెలిపారు. ఇందులో 10 వార్డులు సిపిఎం పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవమైనట్లు తెలిపారు. ఎక్కువ చోట్ల ఒంటరిగానే పోటీ చేస్తున్నామని కొన్ని చోట్ల పొత్తులు పెట్టుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రచారం సాగుతుందని ప్రజల నుండి సానుకూల వాతావరణం ఉందని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవింద్ రెడ్డి, దయానంద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా కాసోజు యాకచారి ఎన్నిక

**ప్రజలకు సేవ చేసే వారికే తగిన పదవులు**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్**



**జవహర్ నగర్, డిసెంబర్ 8 (నినాదం):** ప్రజలకు సేవ చేసే వారికే పదవులు వాటి అంతట అవే వస్తాయని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు (డిసిసి) సీనియర్ నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ మేడ్చల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు షఫీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి జవహర్ నగర్ వాసి కాసోజు యాక చారి జవహర్ నగర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం జవహర్ నగర్ నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా తోట కూర వజ్రేష్ యాదవ్ ని కలుసుకున్నారు. ఈ సందర్భం గా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పేదలకు సేవ చేసిన వారికి ప్రజాభిమానం ఉన్న నాయకులకు పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు పదవులు వాటంతట అవే వరిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా యాకచారి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు నంగునూరు అశోక్ గుప్తా, రాగుల ఐల య్య, బాచుపల్లి దయాకర్ చారి, అనిల్, సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్, భాస్కర్ గౌడ్, లక్ష్మణ్, రమేష్ చారి, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబడిపూడి రాజ్యలక్ష్మికి నివాళులర్పించిన మల్లి బాబుయాదవ్



**ఖమ్మం, డిసెంబర్ 08(నినాదం):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబడిపూడి రంగయ్య గారి సతీమణి అంబడిపూడి రాజ్యలక్ష్మి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం నాడు జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలకు మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజ్యలక్ష్మి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రంగయ్య గారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుకు చేసుకుని, వారి సహ ధర్మచారిణి గా కుటుంబ బాధ్యతలు నిర్వర్తించి స్వర్గస్తులయ్యారని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుమారుడు సుధాకర్ రావు మరియువారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల హనుమంతరావు బానోతు నరసింహ నాయక్, గుంటుపల్లి శోభన్ బాబు, పసుమర్తి రామచంద్రయ్య, మాగం వెంకటేశ్వర్లు, మల్లెల అనంత రాములు, శబరి నాథ్, బత్తుల ఉపేందర్, పల్లె వెంకటనారాయణ, షేక్ ఫతే మహమ్మద్, కొమ్మినేని శ్రీనివాసరావు, ధనియాకుల మాధవరావు, చంద్రశేఖర్, కటకం శ్రీనివాసరావు అంబడిపూడి పకీరయ్య,జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల మల్లయ్య, ధరావత్ లాలు, పల్లె వెంకట్రా ములు, పల్లె నాగేశ్వరరావు, పల్లంకొండ బ్రహ్మం, జాటోత్ రామా నాయక్, అంబడిపూడి వెంకన్న, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పోరు.. ప్రింటింగ్ జోరు

**ఫ్లెక్సీ, ప్రింటింగ్ షాపులకు గిరాకీ**

**జోరందుకున్న ప్రచారం**

**గోడ పత్రికలు, కండువాలు ప్రచురణ**





**కోదాడ /నినాదం:** పల్లె పోరు ఊపందుకుంది. రెండోదశలో జరుగనున్న సర్పంచ్ ఎన్నికల విత్ డ్రా ముగియడంతో అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు అధికారులు గుర్తులు సైతం కేటాయించడంతో గోడ పత్రికలు, కండువాలు, కర పత్రాల కోసం ఫ్లెక్సీ, ప్రింటింగ్ షాపులకు క్యూ కడుతున్నారు. నిన్న, మొన్న పెళ్లి గిరాకీ లేక కోదాడ పట్టణంలో వెలవెల బోయిన ఫ్లెక్సీ షాపులు ఎన్నికల నేపథ్యంలో ప్రచార సామగ్రి అమ్మకాలతో రద్దీగా మారాయి. సోషల్ మీడియా సందేశాలకు ప్రత్యేక డిజైన్లు ఓ వైపు ఉదయం లేవగానే ఇంటింటా తిరుగు తూ...ప్రచారంలో బిజీ బిజీగా గడుపుతున్న అభ్యర్థులు మరో వైపు సోషల్ మీడియాలో ప్రత్యేక సందేశాలతో దూసుకెళు న్నారు. ఇందుకోసం ప్రత్యేక సందేశాలతో ఆకట్టుకునేలా ఫ్లెక్సీ షాపులలో డిజైన్లు చేయించి వాట్సప్, ఇన్స్టా, ఫేస్బుక్, తదితర సోషల్ మీడియాల్లో పోస్టులు, స్టేటస్ లు పెడు తున్నారు. దీంతో డిజైనింగ్లో సైతం ఫ్లెక్సీ షాపులు బిజీ అవుతున్నాయి.

## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



**అల్వాల్, డిసెంబర్ 8 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డైనమిక్ లీడర్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు నాయకత్వంలో ప్రజా వాణి కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వెంకటాపురం డివిజన్ శివనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను జరుగుతున్న సందర్భంగా చెట్లు కూలిపోయే పరిసితి ఉంది అక్కడే పైన 11 కె.వి మెయిన్ పవర్ సప్లై లైన్ ఉంది కాబట్టి సప్లై లైన్ ఆఫ్ కీ పర్మిషన్ తీసుకొని కటింగ్ చెట్లను అడ్డు తొలగించాల్సింది. ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో కమీషనర్ వెంటనే స్పందించి ట్రాన్సకో అధికారుల తోమాట్లాడి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రజావాణిలో డివిజన్ లో సీసీ రోడ్డులు విధి దీపాలు వెంటనే ఏర్పాటు చేయాలని డిసి కి వినతి పత్రం అందజేశారు. డి స సానుకూలంగా స్పందించినందుకు వారికీ మా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శివనగర్ కాలనీ ప్రెసిడెంట్ జి కృష్ణ గౌడ్, కాలనీ సత్యనారాయణ, శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నిమ్మ అశోక్ రెడ్డి, కేబుల్ శేఖర్, ఎం కే నరేష్, హరీష్ తదితరులు పోలుగొన్నారు

## కాంగ్రెస్ అభ్యర్థిగా సింగారెడ్డి మౌనిక రెడ్డి ఎంపిక

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** మొగలాయి కోట గ్రామ పంచాయతీకి కాంగ్రెస్ పార్టీ తరఫున సింగారెడ్డి మౌనిక రెడ్డి అభ్యర్థిగా ఎంపికయ్యారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు తనను బరిలోకి దింపినందుకు మౌనిక రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ చూపుతున్న దృష్టి పట్ల తనకు గౌరవం పెరిగిందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని చెప్పిన మౌనిక రెడ్డి, పంచాయతీ స్థాయిలో మహిళల నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ నిర్ణయం ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తోందని అభిప్రాయపడ్డారు. గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని చేరుకుని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపడమే నా ప్రాధాన్య లక్ష్యం. గ్రామంలో మెరుగైన మౌలిక వసతులు, మహిళల సాధికారత, యువత అభివృద్ధి వైపు పనిచేస్తా అనిఆమె వెల్లడించారు. గ్రామస్థులు యువతకు ప్రాధాన్యం ఇవ్వడం, మహిళా నాయకులకు అవకాశాలు కల్పించడం సంతోషకరమని చెబుతూ, ఎన్నికల్లో మంచి వాతావరణం నెలకొన్నట్లు ఆమె పేర్కొన్నారు.

## అమీనాబాద్ సర్పంచ్‌గా విజయకేతనం ఎగరవేస్తా



**కోదాడ/అనంతగిరి (నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో అమీనాబాద్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అదరించాలని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చిలకమూడి సంధ్య శ్రీనివాసరావు కోరారు. మండలంలోని అమీనాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినిగా గ్రామంలో ప్రచార కార్యక్ర మాని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలైన ఆరు గ్యారంటీల అమలు,ఉచిత విద్యుత్, సన్నబియ్యం,వరి మద్దతు ధర,బోనస్,రుణమాఫీ,మహిళలకి వడ్డీలేని రుణాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం,సీసీ రోడ్లు,సైడ్ డ్రెయినేజీ,అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతానని,వీధి దీపాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని స్వచ్ఛ పరిశుభ్రతగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచులు విశేశ్వారవు,కోటేశ్వరరావు అండదండలతో,ప్రజల ఆదరణతో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు.. అమీనాబాద్‌లో ప్రచార హోరు



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండల పరిధిలోనిఅమీనాబాద్ గ్రామంలో ఎన్నికల సందడి ఊపందుకుంది. గ్రామ సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజా సమస్యల పరిష్కార ప్రధాన లక్ష్యంగా అన్ని పార్టీల నేతలు ఇంటింటా ప్రచారాన్ని వేగవం తం చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానికంగా ప్రజల్లో చర్చనీ యాంశ ంగా మారిన అంశం అభివృద్ధి కార్యక్రమాలే. గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గోపతి లలితమ్మ ప్రచార కార్యక్ర మాల్లో ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. గ్రామంలో మౌలిక వసతుల విస్తరణ, తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల విస్తరణ వంటి అంశాలను ప్రజలు ముందుకు తెచ్చారు. వీటిని పరిశీలించిన లలిత మ్మ, సమస్యలపై పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ప్రచారంలో గ్రామ పెద్దలు, మహిళలు, స్థానిక అభివృద్ధి అవకా శాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. దీనితో అమీనాబాద్‌లో ఎన్నికల వేడి మరింత పెరిగింది.

## ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి..

**వాయిల సింగారం బిఆర్ఎస్ అభ్యర్థి గూడుపూరి కృష్ణ**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** డిసెంబర్ 14న జరిగే రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామపంచాయతీలో కెసిఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి తనను ఆశీర్వదించి గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గూడిపూరి అన్నారు. సోమవారం తన మద్దతు దారులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. గెలిపించిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎల్లప్పుడూ గ్రామంలోని అందుబాటులో ఉంటూ పేద వర్గాలకు సేవ అందిస్తానని తెలిపారు... అనంతరం తనకు కేటాయించిన బ్యాట్ గుర్తును చూయిస్తూ ఓటు వేయాలంటూ ప్రార్థించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే లక్ష్యం

**టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు**

**మామిడి సోమయ్య**

**ఖమ్మం జిల్లా అడహాక్ కమిటీ ఎన్నిక..**

**కన్వీనర్ గా సంతోష్ చక్రవర్తి**

**కో-కన్వీనర్లుగా అర్వపల్లి**

**నగేష్, అంతోటి శ్రీనివాస్**





**ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్8 (నినాదం):** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరా టం చేస్తుందని ఫెడరేషన్ వ్యవస్థా పక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టంచేశారు. సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హోటల్‌లో సంతోష్ చక్రవర్తి అధ్వ ర్యంలో నిర్వహించిన టీడబ్ల్యూ జేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. జర్నలిస్టుల సంక్షే మం, అభివృద్ధియే ప్రధాన లక్ష్యం గా టీడ బ్ల్యూజేఎఫ్ పనిచేస్తుందని తెలిపారు. ఫెడరేషన్ ఏ రాజకీయ పార్టీకి, ఏ పత్రికకు అనుబంధం లేకుండా పూర్తిస్థాయి స్వతంత్ర తతో పని చేస్తోందని స్పష్టం చేశా రు. టీడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయ న తీవ్రంగా ఖండించారు. జర్నలిస్ట లను అయోమయానికి గురిచేసేలా సంఘం తమదేనని కొందరు మాజీ నేతలు చేస్తున్న ప్రచారాలను నమ్మ వద్దని కోరారు. ఫెడరేషన్ వ్యవస్థా పక సభ్యులు అన్ని జిల్లాలు తిరు గుతూ సంఘాన్ని బలోపేతం చేస్తు న్నారని తెలిపారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలో త్వరలో జిల్లా మహాసభ నిర్వహించి సంఘాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేస్తు న్నప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్ష ణమే స్పందించి జర్నలిస్టుల సమ స్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రా ష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి టీడ బ్ల్యూజేఎఫ్ సిద్ధమని హెచ్చరిం చారు. ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్న లిస్టులు ఎదుర్కొంటున్న సమస్య లపై ఐఎఫ్‌డబ్ల్యూజే నిరంతరం పోరాడుతోందని తెలిపారు. జర్నలి స్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని, సీనియర్ జర్న లిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టా లని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలతో పాటు ఆరోగ్య బీమా, ప్రమాద బీ మా, వేతన భద్రత, వృద్ధాప్య పెన్ష న్, అక్రెడిటేషన్ విధానాల్లో పారద ర్శకత వంటి అంశాలపై ప్రభుత్వ స్థాయిలో సమగ్ర పోరాటం చేస్తామ ని మామిడి సోమయ్య తెలిపారు. త్వరలో ప్రభుత్వా నికి వినతిపత్రం సమర్పించడంతో పాటు వివిధ దశల్లో ఉద్యమ కార్యక్రమాలు చేప డతామని అన్నార ఈ సందర్భం గా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా టీ. సంతో ష్ చక్రవర్తి,కో-కన్వీనర్లుగా అర్వపల్లి నాగేష్, అంతోటి శ్రీనివాస్, నానబా ల రామకృష్ణ, వందనపు సామ్రాట్ల ను రాష్ట్ర కమిటీ నియమించింది. ఇప్పటివరకు ఉన్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలన్నింటినీ రద్దు చేసినట్లు, త్వరలో కొత్త రాష్ట్ర కమి టీతో పాటు అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

సమావేశం చివర్లో సత్తుపల్లికి చెంది న సీనియర్ రిపోర్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ మృతికి సంతా పం తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెం కటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, పాల్వాయి జానయ్య, రఘురాం, సాదిక్ పాషా, న్యాయ సలహాదారు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం 9
డిసెంబర్ 2025


## బంగారయ్యకు బ్రహ్మరథం పట్టిన జనం




**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం):** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోలికే పాడు గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నక్క బంగారయ్యకు జనం బ్రహ్మరథం పట్టారు. సోమవారం గ్రామంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య ఆయన సతీమణి జయలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం దిశగా పనిచేస్తానని, గతంలో గ్రామంలో ప్రజలకు కావలసిన అభివృద్ధి పనులు జరగలేదని ఆయన అన్నారు. కొత్త కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరా, మంచినీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ సౌకర్యం, బస్టాండ్ నిర్మాణం తదితర పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తుండగా ప్రజలు మీకు అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నారు. గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతోనే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, నాకు అన్ని రకాలుగా సహకారం అందించి గెలిపించాలని ఆయన వేడుకున్నారు. గ్రామంలో ఆయన నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజలు తండోపతండాలుగా హాజరవుతున్నారు. వారి వెంట ఆయన అనుచరులు మిత్రులు పాల్గొన్నారు

## మహదేవపూర్ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి గుడాల అరుణ శ్రీనివాస్?



**మహదేవపూర్ డిసెంబర్ 8, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న సస్పెన్స్ వీడిపోయింది. కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ జెడ్పిటిసీలు గుడాల అరుణ శ్రీనివాస్, హసీనాబాను అక్బర్ ఖాన్ లు తీవ్ర ప్రయత్నాలు చేయగా అధిష్టానం గుడాల అరుణ శ్రీనివాస్ కు మొగ్గుచూపి టికెట్ కనామే చేసినట్లు మండలంలో చర్చ కొనసాగుతోంది. మహదేవపూర్ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ నుండి హసీనాబాను అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చల్ల రమ తిరుపతిరెడ్డి, బన్సోడ రాణి భాయి రామారావు నామినేషన్లు వేయగా మాజీ ఎంపిటిసి చల్ల రమ తిరుపతిరెడ్డి ఆదివారం రోజున తన నామినేషన్ విత్ డ్రా చేసుకుంది. కాగా అధిష్టానం ఎవరికి ఇస్తుందోనని తీవ్ర ప్రయత్నాలు చేసిన హసీనాబాను అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాసులు చివరగా అధిష్టానం గుడాల అరుణ శ్రీనివాస్ కు మొగ్గు చూపి కాంగ్రెస్ పార్టీ టికెట్ను కనామే చేసినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు చర్చించుకోవడం గమనార్హం.

### ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు
## సరైన పత్రాలనే సమర్పించా
### -కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం : శరత్



**మల్లూర్, డిసెంబర్ 08 (నినాదం):** నామినేషన్ వేసినప్పుడే ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సరైన పత్రాలనే సమర్పించానని మండలంలోని కొండంపేట 8వ వార్డులో,వార్డు సభ్యుడిగా పోటీచేస్తున్న ఇట'వెన శరత్ సోమవారం వల్లెంకుంట రిటర్నింగ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పోటీ చేస్తున్న వార్డులో నామినేషన్ కు,ప్రతిపాదనలకు సంబంధించిన పత్రాలను నామినేషన్ చెసినప్పుడే సమర్పించినట్లుగా తెలిపారు. కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

## సీతారామచంద్ర స్వామి మాస కళ్యాణం



**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 8 ( నినాదం):** జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్లో గల శ్రీవేదాంత భజన మందిరంలో సోమవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర కార్యదర్శి నకిరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, సోమా సుమన్, వరగాని వెంకటేశ్వర్లు, శీలా శంకర్, సోమా ధనుంజయ్, కృష?మూర్తి,పబ్బా రామ్మూర్తి, ధరూరీ గోదాదేవి ,చంద్రశేఖర్, దేవరశెట్టి సోమయ్య, ఇల్లెందుల నవీన్, అంతటి దినేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండి సేవలందిస్తా
### -ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి
### -వాయిలసింగారం సర్పంచ్ అభ్యర్థి ఆకారపు ముత్తయ్య



**కోదాడ/అనంతగిరి ( నినాదం):** ఈ నెల 14న జరిగే ఎన్నికలలో కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామ ప్రజలకు నిరంతరం అందుబా టులో ఉండి సేవలను అందిస్తా నని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆకారపు ముత్తయ్య తెలిపారు.... ఈ మేరకు సోమ వారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తాననీ తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజలందరూ తమపై విశ్వాసంతో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే సర్పంచ్ గా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలి
### -సాయి ఈశ్వర చారికి బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ



**జమ్మికుంట, డిసెంబర్ 8 (నినాదం):**

42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఈ నెల 5న బీసీ సోదరుడు పెట్రోల్ పోసుకొని ఆత్మ బలిదానము చేసుకున్నాడు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక గాంధీ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజకుమార్, మండల అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్ మాట్లాడారు. బీసీలు ఎవరు కూడా42 శాతము రిజర్వేషన్ల కొరకు ఆత్మ బలిదానాలు చేసుకోవద్దన్నారు. బీసీ లందరూ ఐకమత్యంతో ఉండి పోరాడి రిజర్వేషన్లు సాధించుకోవాలని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలతో పాటు ప్రతిపక్షంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ కూడా బీసీ రిజర్వేషన్లను అమలు చేసే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ముద్రగడ నవీన్ కుమార్, నాయకులు రామ్మూర్తి గౌడ్, దేవునూరి శ్రీనివాస్ , ఆవుల తిరుపతి, ఆలేటి శ్రీరామ్, కాసుల కిరణ్ కుమార్, సదానందం, రాంబాబు, రాములు, తాళ్ల పెల్లి కుమార్ స్వామి, బీనవేన ఐలయ్య, ఏ బూసి ఓదెలు, జంపయ్య, బలరాం పాల్గొన్నారు.

## నకిలీ బంగారం విక్రయిస్తున్న ముఠా అరెస్ట్



**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 8 (నినాదం)**

అసలు బంగారమని మాయమాటలు చెప్పి నకిలీ బంగారం విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ కే. నరసింహ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు . నిందితులు నాగేశ్వరరావు ,బాల, శ్రీనివాసరావు, నరేష్, నలుగురు హనుమకొండ కు చెందిన సూర్యనేని వెంకటేశ్వర్లకు బంగారమని నమ్మబలికి అతని వద్ద 12 లక్షల రూపాయలు తీసుకొని నకిలీ బంగారాన్ని అమ్మడంతో ఈనెల ఆరవ తేదీన సదరు వ్యక్తి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. సోమవారం సాయంత్రం బాలెంల ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానం రావడంతో నలుగురు వ్యక్తులను విచారించగా తాము నకిలీ బంగారం అమ్ముతున్నామని తెలపడంతో నిందితులపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

20 గ్రాముల బంగారు బిళ్ళల ను నరేష్ కి చూపించి కొనుగోలు చేసే వారిని తీసుకువస్తే 10 శాతం కమిషన్ ఇస్తామని చెప్పడంతో కన్నయ్య అనే వ్యక్తిని వారికి పరిచయం చేసి 90 వేల రూపాయలకే బంగారం ఇస్తామని చెప్పి హనుమకొండ కు చెందిన సూరినేని వెంకటేశ్వర్లు కు నకిలీ బంగారం విక్రయిం చామని నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపా రు. కేసును చేదించడంలో చాకచక్యంగా పనిచేసిన రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్ సిబ్బందిని ఆయన అభినందించారు. మోసపూరిత నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు వీరే

**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచి 19 గ్రామాల అభ్యర్థుల యొక్క పేర్లను సోమవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మీడియాకు ప్రకటించారు. అమీనాబాద్ గ్రామం నుండి చిలకమూడి సంధ్య, అనంతగిరి గ్రామం బొట్టు నాగేంద్ర, బొజ్జగూడెం ధరావత్ పార్వతి బాయి,చనుపల్లి ముస్కు శ్రీలత,కొత్త గోల్ తండా బానోత్ పార్వతి, పాత గోల్ తండా బానోత్ బాలసుబ్రమణ్యం , గొండ్రియల తేజవత్ వెంకటేశ్వర్లు, లకారం ఆళ్ల నవ్య, మొగలైకోట సింగారెడ్డి మౌనిక,పాలారం మట్టపల్లి నరేష్, శాంతినగర్ షేక్ ఖాజా బి, త్రిపురవరం మాదాసు నాగమ్మ వసంతాపురం భూక్య శైలజ వాయల సింగారం నందిగామ శ్రీనివాసులు, వెంకట్రాపురం బొల్లికొండ జయరాజ్ ను ప్రకటించారు... మొత్తం 20 గ్రాముల నుండి అభ్యర్థులను ప్రకటించాలా మిగిలిన ఒక గ్రామం ఖానాపురం నుండి కాంగ్రెస్ అభ్యర్థినీ ప్రకటించలేదు.... గ్రామాలలోని పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి ప్రచారం నిర్వహించాలని మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన కూతుర్లు



**జమ్మికుంట, డిసెంబర్ 8 (నినాదం) :** జమ్మికుంట పట్టణానికి చెందిన కల్లూరి నర్సయ్య (75) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. నరసయ్యకు ఐదుగురు కూతుళ్లు ఒక కుమారుడు ఉండగా గత కరోనా సమయంలో కుమారుడు మృతి చెందారు. అప్పటినుండి కూతుళ్లే నరసయ్యను ఆయన సతీమణి రాజ సులోచన బాగోగులను చూసుకుంటూ ఉండగా గత రెండు రోజుల క్రితం నరసయ్య తీవ్ర అనారోగ్యానికి గురికాగా వరంగల్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో సోమవారం నరసయ్య మృతి చెందారు. నరసయ్య మృతితో కూతుళ్ల రోదనలు పలువురిని కంట తడి పెట్టించాయి. చివరకు కూతుళ్లే దగ్గర ఉండి తండ్రి అంత్యక్రియలు నిర్వహించారు. నరసయ్య చిన్న కూతురు చితికి నిప్పు పెట్టి కన్నతండ్రి రుణాన్ని తీర్చుకున్నారు. కన్నకొడుకులు కూడా కాదనుకుంటున్న ఈ రోజుల్లో కూతుర్లు అల్లుళ్లు కలిసి నరసయ్య అంత్యక్రియలను నిర్వహించడంతో పలువురు వారి కుటుంబ సభ్యులను అభినందించారు.

## ప్రజల మధ్య ఉండే వారిని గెలిపించండి
### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



**ఖమ్మం, డిసెంబర్ 08(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో , ప్రజల మధ్య ఉంటు గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేసే వారిని గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యు కూనంనేని సాంబశివరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 11న జరిగే పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఐ బలపర్చిన అభ్యర్థులకు పట్టం కట్టాలని ఆయన కోరారు. సోమువారు మండల పరిధి లో ని వి వెంకటాయపాలెం, పంగిడి లో సిపిఐ బలపర్చిన అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో కూనంనేని మాట్లాడుతూ దేశాభివృద్ధికి పల్లెసీమలే పట్టుకొమ్మలని అటువంటి పల్లెల్లో అభివృద్ధి పనులను నిజాయితీతో చేసే వారిని గెలిపించాలన్నారు. సిపిఐ, సిపిఐ బలపర్చిను అభ్యర్థులు గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేసేవారని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి కోట్లాడి నిధులు సాధించి ఆ నిధులను సద్వినియోగం చేసే వారిని గెలిపించాలన్నారు. భారత కమ్యూని పార్టీ నిజాయితీపరులైన అభ్యర్థులను పంచాయతీ ఎన్నికల్లో బలపరుస్తుందని వారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లకు ఎరవేసి ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉందన్నారు. వి.వెంకటాయపాలెంలో శాఖమూరి శ్రీనివాసరావు, పంగిడిలో పోలి జామ్లా ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ ఏకగ్రీవం
### ఏకగీవ్రమైన సర్పంచ్ గడ్డం క్రాంతి



**మల్లూర్, డిసెంబర్ 08 (నినాదం):** మండలంలో చిన్నతుండ్ల పంచాయతీ ఎన్నికల్లో ఏకగీవ్రమైన సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు గడ్డం క్రాంతి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గడ్డం క్రాంతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా సర్పంచ్, పదవిని కట్టబెట్టిన గ్రామ ప్రజలకు, పెద్దలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి, సేవ చేస్తానని అన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకున్న చిన్న తుండ్ల గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపి,గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## ముచర్ల మల్లయ్య మృతి బాధాకరం



**చింతపల్లి, డిసెంబర్ 8(నినాదం):** మండలంలోని చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన ముచర్ల మల్లయ్య మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం చాకలిశేరిపల్లి గ్రామంలో మల్లయ్య దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరంకుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మల్లయ్య ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. మల్లయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ నవీన్‌కి జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్



**పాలేరు డిసెంబర్ 08 ( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం గ్రామం కి చెందిన నవీన్ జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో గోల్డ్ మెడల్ దక్కింది. మొదటి నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ నిర్వహించిన తెలుగు ఆర్ట్ ఫోటోగ్రాఫి మరియు వివిడ్ ఫోటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యంలో రెండురోజులు జరిగిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్ గాంధారి జీవన విధానా శైలి మీద మదర్ అండ్ చైల్డ్ ఛాయాచిత్రం తీసిన ఫోటోకు ప్రముఖ ఫోటోగ్రాఫర్ శ్రీ నవీన్ జాతీయస్థాయి మొదటి బహుమతి, మేమిటో గోల్డ్ మెడల్ సాధించారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కరా?టక మహారాష్ట్ర ఒరిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 60 మందికి పైగా ఫోటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో దిగ్గజ ఫోటోగ్రాఫర్లతో పోటీ పడిన నవీన్ బహుమతి లభించడం విశేషం గతంలోనూ జాతీయస్థాయి పోటీల్లో నవీన్ నగదు పురస్కారాలు గెలుచుకున్నారు. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫోటోగ్రాఫర్లు వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు. విశాల బంగారం నేలకొండపల్లి ఎస్సై సంతోష్ నవీన్ ని అభినందించారు.

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన
## అభ్యర్థులను గెలిపించండి
### రాంక్య తండా ప్రజాసభలో డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం, డిసెంబర్ 08(నినాదం ):** గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు సోమవారం రఘునాధపాలెం మండలం రాంక్య తండా ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్న ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి చేసే వ్యక్తులకు మాత్రమే ఓటు వేసి గెలిపించాలని అన్నారు. మీ గ్రామ సర్పంచ్ గా యువకుడు విద్యావంతుడైన వెంకన్నను గెలిపించాలని అన్నారు. తోలత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలకొండ రాధా కిషోర్ ప్రసంగించారు. మహిళలు పాల్గొని పెద్ద ఎత్తున స్వాతం పలికారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపార్టీ అధ్యక్షుడు నాగళ్ళ దీపక్ చౌదరి, గ్రామ ఎన్నికల ఇన్చార్జి ఏలూరు శ్రీనివాసరావు, కార్పొరేటర్ మాలీదు వెంకటేశ్వర్లు, పల్లబోయిన చంద్రయ్య యాదవ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాల పై దాడులు చేసిన మరిపెడ పోలీసులు



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 08(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని జరుపుల తండాలో గుడుంబా స్థావరాలపై సోమవారం మరిపెడ పోలీసులు దాడులు చేశారు. మరిపెడ ఎస్ఐ వీరభద్ర రావు తన సిబ్బందితో కలిసి జరుపుల తండాలో గుడుంబా నిలువ చేసిన స్థావరాలనుగుర్తించి గుడుంబాను,సారాయి పానకం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా మరిపెడ ఎస్ఐ మాట్లాడుతూ గుడుంబా తయారు చేసినా,అమ్మకాలు చేసిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాటు సారా తాగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ఆరుగురి పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ కోటేశ్వరరావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## బాధిత కుటుంబానికి సర్పంచ్ అభ్యర్థి బంగారయ్య సాయం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం) :** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పొలికేపహడ్ గ్రామానికి చెందిన బిజినపల్లి తెలుగు కిష్టమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నక్క బంగారయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యం కల్పించారు. మానవత దృక్పథంతో బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## గోపాల్ పేట సర్పంచ్‌గా సువర్ణను గెలిపించండి
### -డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం):** వనపర్తి జిల్లా గోపాల్ పేట సర్పంచిగా అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎల్లెపోగుల సువర్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం గోపాల్ పేట మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి సువర?కు మద్దతుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వం గోపాల్ పేటను అభివృద్ధి చేయటంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అభ్యర్థి సువర? ఉన్నత విద్యావంతురాలని, ఆమె భర్త ఆంజనేయులు కూడా యూనివర్సిటీలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి న్యాయవాద వృత్తిలో ఉంటూ ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారన్నారు. ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన ఉండి వాటి పరిష్కారానికి కృషిచేసే సువర్ణ ఆంజనేయులు ఉంగరం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు దేవర శివ, వివి గౌడ్, అంజన్న యాదవ్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, కాంగ్రెస్ పార్టీ గోపాల్ పేట అధ్యక్షులు శివన్న, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మల్లన్న బోనాల జాతర

**మహాదేవపూర్ డిసెంబర్ 8, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపురంమండలంలోని బెగ్లూరు లో మల్లన్న బోనాల జాతర సోమవారం ఘనంగా జరిగింది. బెగ్లూర్ లోని మల్లికార్జున స్వామి ఆలయంలో మండల ప్రజలతోపాటు మహారాష్ట్ర,చత్తీస్గడ్ ప్రాంతాల నుంచి భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. గ్రామ మహిళలు స్వామివారికి బోనం సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ఆలయ నిర్వాహకులు, పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.